# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ పి.లోకనాథం
జీలావారి కండ్రిక, కేశవకుప్పం
కార్వేటినగరం - 517 582
చిత్తూరు జిల్లా
ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెం. 7075689211

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 35 /డి.నెం. 52 / 24, తేది. 17 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ పి.లోకనాథం, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** శ్రీ పి.లోకనాథం, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 04-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ పి.లోకనాథం, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) కార్వేటినగరం మండలం, జీలావారికండ్రికలో కరెంటు బిల్లులు వసూలుకు బిల్ కలెక్టరు వచ్చి వెళ్తుంటారు. చిన్న, చిన్న మారుమూల పల్లెటూర్లలో బిల్లులు చెల్లించుటకు QR Code ను మీరు పంచాయితీ కార్యాలయం నందు కానీ లేదా బహిరంగ ప్రదేశంలో కానీ నెలకొల్పిన యెడల, ఆ QR Code ద్వారా గ్రామస్తులు చెల్లింపులు జరుపుకొనుటకు వీలుగలుగును. కనుక QR Code ను విస్తృతంగా గ్రామ గ్రామాలలో విప్లవాత్మకమైన మార్పు ద్వారా, చెల్లిపులు వేగమయ్యే విధంగా ప్రయత్నించగలరని కోరుతున్నాను.

జ) వివిధ వినియోగదారులు చెల్లించిన మొత్తములను గుర్తించి వినియోగదారుని అకౌంట్‌నకు సర్దుబాటు చేయుటలోని అసాధ్యత కారణంగా ఒక QR Code ను బహిరంగ ప్రదేశాలలో నెలకొల్పుట సాధ్యంకాదు. అయితే బిల్లుపై డైనమిక్

QR Code ను ప్రదర్శించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. వివిధ డిజిటల్ చెల్లింపు ప్లాట్‌ఫామ్‌లైన బిల్ డెస్క్, పేటిఎమ్, టిఎ వ్యాలెట్, ఇసిఎస్‌సి తదితరాలలో చెల్లింపు సదుపాయాన్ని ఎపిఎస్‌పిడిసిఎల్ కలిగించినది.

2) నా అభ్యంతరములు, సలహాలు, సూచనలు తెలియజేయడానికి 29-1-2024 తేదీన పుత్తూరు డి.ఇ. కార్యాలయమున జరుగు వీడియో సమావేశంలో పాల్గొనుటకు 5 నిమిషములు సమయమును కేటుయించవల్సిందిగా కోరుచున్నాను.

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్థనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

దీని నకలు క్రిందివారికి పంపడమైనది :

1. **ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**